


22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శనివారం 01-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 115 రూ॥ 6.00




- పెద్దికి మరణం లేదు.. ఆ గుండె చప్పుడు ఆగేది కాదు.
- పెద్దితో తెలంగాణ పేగు బంధం తెగేది కాదు.
- ఎన్ని తరాలైనా మర్చిపోయేది కాదు.
- పెద్ది త్యాగం చరిత్రలో పదిలంగా వుంటుంది.
- ఓరుగల్లు గుండెల నిండి వుంటుంది.
- తరతరాలగా గుర్తుండి పోయేలా నిలుస్తుంది.
- ఎంత కాలం బతికమన్నది కాదు.. ఎంత విలువలతో బతికమన్నదే ముఖ్యం.
- అందరి తలలో నాలుకలా పెద్ది జీవితం ముగించారు.
- నేటి తరం పది కాలాలు చెప్పుకునేలా పెద్ది బతికారు.

- వచ్చే తరాలకు త్యాగమనే పాఠంగా మిగిలిపోయారు.
- ఆదర్శ వంతమైన రాజకీయాలకు స్ఫూర్తి ని నింపి పోయారు.
- రేపటి తరానికి ఉద్యమ నిగంటువుగా మన కళ్ల ముందు కదలడుతూనే వుంటారు.
- చరిత్ర కారులకు చావు వుండదు.. చరిత్ర గా మన ముందే కనిపిస్తుంటారు.
- ఉద్యమ పాఠాలు నేర్పిస్తూనే వుంటారు.
- పోరాటాల విలువలు నేర్పిస్తూనే వుంటారు.
- నింగిలోని చుక్కలుగా వెలుగులు పంచుతూనే వుంటారు.
- నిత్యం మన కళ్ల ముందు నడయాడుతూనే వుంటారు.
- భౌతికంగా లేకున్నా జ్ఞాపకమై సంచరిస్తూనే వుంటారు.
- తెలంగాణ ప్రతి అడుగులో కనిపిస్తూనే వుంటారు.
- పారే ప్రతి నీటి బొట్టులో పెద్ది ప్రవాహమై వస్తుంటారు.







# "పెద్దన్న"కు నేటిధాత్రి అక్షర నివాళి



## యుద్ధం ముగించుకొని వెళ్ళిపోయాడు

## మరో యుద్ధం కోసం మళ్ళీ పుడతాడు!

- ప్రతి మనిషిని పలకరిస్తూనే వుంటారు.
- తెలంగాణ ఉన్నంత వరకు పెద్ది పేరు వినిపిస్తూనే వుంటుంది.
- వరంగల్ జిల్లాలో నిత్యం పెద్ది పేరు ఎక్కడో ఒక చోట మారు మ్రోగుతూనే వుంటుంది.
- జోహార్ పెద్దన్న అనే మాట ఎక్కడున్నా పెద్దన్న వింటూనే వుంటారు.



హైదరాబాద్, నేటిధాత్రి:

గుండెపోటుకు గురైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ పోరాట వీరుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి తుదిశ్వాస విడిచారు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాటం చేసి శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. అభిమానులను శోక సంద్రంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు. ఎందుకన్నా ఇంత పని చేశావని ఆయన ఆత్మీయులు, సన్నిహితులు దుఖసాగరంలో మునిగిపోయారు. ఆయన సేవలను తోటి ఉద్యమ సహచరులు గుర్తు చేసుకుంటున్నారు. ఆయనతో వున్న సాన్నిహిత్యం అనుబందాలను జ్ఞాపకంగా మిగిల్చిన పోయిన పెద్ది సుదర్శన్‌రెడ్డి అమర్‌రహే అని నినదిస్తున్నారు. తెలంగాణ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసి, తెలంగాణ సాధనలో బాగస్వాముడయ్యారు. ఉమ్మడి వరంగల్ ఉద్యమ ప్రస్థానంలో మొదటి స్ధానంలో నిలిచారు. తెలంగాణ పోరులో విజేతగా నిలిచారు. తెలంగాణ సాదన సాకారం చేసి తెలంగాణ ప్రజలకు కానుకగా అందించారు. ఇక కర్తవ్యం పూర్తయిందనుకున్నట్లున్నారు. యుద్ధం ముగించుకొని వెళ్లిపోయారు. మరో యుద్ధంకోసం మళ్లీ పుట్టడానికే పరలోకానికి పయనమైనట్లున్నారు. కాని పెద్దికి మరణం లేదు. ఆ గుండె తెలంగాణను వదిలివెళ్లిపోయేది కాదు. ఆ గుండె చప్పుడు ఆగేదికాదు. బౌతికంగా తెలంగాణ ప్రజలకు దూరమైనా, వారి గుండెల్లో ఎప్పుడూ గూడు కట్టుకొని వుంటారు. ఎందుకంటే తెలంగాణతో పెద్ది పేగు బంధం తెగిపోయేది కాదు. ఎన్ని తరాలైనా సరే ఆయన త్యాగం, పోరాటం తెలంగాణ మర్చిపోయేది కాదు. పద్నాలుగేళ్లు తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి, అంత సమయం కూడా తెలంగాణను కళ్లారా చూసుకునే అదృష్టానికి పెద్దిని ఆ దేవుడు దూరం చేశాడు. అయినా పెద్ది చేసిన త్యాగం చరిత్రలో ఎప్పటికీ సజీవంగానే వుంటుంది. పదిలంగానే వుంటుంది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల గుండెల్లో ఎప్పుడూ నిండి వుంటుంది. తెలంగాణ కోసమే తన జీవితమంతా దార పోషిన యోధుడు అని ఉద్యమ కారుల మాటల్లో, పాటల్లో నిలిచే వుంటారు. ఎంత కాలం బతికామన్నది కాదు. ఎంత విలువతో బతికామన్నది మనందరికీ నిరూపించి మరీ దూరమయ్యారు. ఆ స్ఫూర్తిని అందరిలో నింపి పోయారు. అందరి తలలో నాలుకలా పెద్ది తన ఉద్యమ జీవితాన్ని చాలించారు. ఉద్యబ బంధం నిలుపుకుంటూనే, వ్యక్తిగత జీవితం ముగించుకున్నారు. కొన్ని తరాలు కూడా చెప్పుకునేలా పెద్ది జీవించారు. ఆ జీవితం ఆదర్శమయ్యేలా బతికి చూపించారు. వచ్చే తరాలకు తన త్యాగమే ఒక పాఠంగా తెలంగాణ సమాజానికి మిగిల్చిపోయారు. రేపటి తెలంగాణ చరిత్రకు ఒక నిఘంటువై నిలిచిపోయారు. తెలంగాణ ప్రజల కళ్లముందు ఎప్పుడూ కదలాడుతూనే వుంటారు. పోరు బాటను చూపిస్తూనే వుంటారు. ఉద్యమ పాఠాలు నేర్పిస్తూనే వుంటారు. విలువలతో కూడిన జీవితాలలో కనిపిస్తూనే వుంటారు. నింగికెగసినా వేకువ వెలుగులో వేగు చుక్కగా కాంతులు పంచుతూనే వుంటారు. నిత్యం మన కళ్లముందు తెలంగాణ చైతన్య రూపంలో నడయాడుతూనే వుంటారు. బౌతికంగా మన మధ్య లేకపోయినా, పెద్ది తెలంగాణ జ్ఞాపకమైన ప్రజల మధ్య సంచరిస్తూనే వుంటారు. మంచి మార్గం చూపిస్తూనే వుంటారు. ఎందుకంటే తెలంగాణ ప్రతి అడుగులోనూ పెద్ది కనిపిస్తూనే వుంటారు. తెలంగాణ పద పదాన ఆయన జీవిస్తూనే వుంటారు. పాడే ప్రతి పాటలో ఆయన ధ్వనిస్తూనే వుంటారు. జై తెలంగాణ అనే నినాదంలో ఆయన ఆవహిస్తూనే వుంటారు. తెలంగాణ ప్రజలకు చైతన్య గీతికౌతూనే వుంటారు. ఆయన కలల రూపంలో దాగి వున్న ఆశయాలు ఆచరించే సమాజానికి దిక్సూచీగా మిగిలిపోతూనే వుంటారు. పారే ప్రతి నీటి బొట్టులోనూ ఆయన నవ్వుతూనే సాగుతుంటారు. ప్రతి మనిషిని పలకరిస్తూనే ప్రవాహమైన నేలను తడుపుతుంటారు. వరంగల్ జిల్లాలో ఎక్కడో ఒక చోట నిత్యం పెద్ది పేరు స్మరణలోనే వుంటుంది. ఉద్యమకారులంతా కలిసినప్పుడల్లా పెద్దిని గుర్తు చేసుకుంటూనే వుంటారు. ఆయన పేరు ఎల్లప్పుడూ మారు మ్రోగుతూనే వుంటుంది. జోహార్ పెద్దన్న అనే మాట వినపడుతూనే వుంటుంది. ఉద్యమ కారుల నినాదాల్లో పెద్ది పేరు వినిపిస్తూనే వుంటుంది. పెద్దితో తెలంగాణకు భౌతిక బంధం తెగిపోయినా, తెలంగాణతో పేగు బంధం నిలిచే వుంటుంది. ఆ బంధం శాశ్వతమై తెలంగాణ చుట్టూ అల్లుకొనే వుంటుంది. తెలంగాణకు ఆశీస్సులు అందిస్తూనే వుంటుంది. పై నుంచి తెలంగాణను చూసుకుంటూ మురిసిపోతూనే వుంటుంది. అమర జీవి పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఇవే నేటిధాత్రి అక్షర ఘన నివాళులు. పెద్దికి అంజలి ఘటిస్తూ జోహార్లు!!



మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజదర్పణం

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 01-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 115 రూ॥ 6.00




# ఈ-20 జనతా పార్టీ పేరుతో పౌర ఉద్యమం

## కాంక్రోచ్ జనతా పార్టీ స్ఫూర్తి




**వాహనదారులకు సూచనలు**

- మీ వాహనం ఏప్రిల్ 2023 తర్వాత తయారైతే "ఈ20 Compatible" అని ఉంటుంది.
- పాత వాహనాల్లో ఫ్యూయల్ లైన్లు, ఫిల్టర్లు క్రమం తప్పకుండా తనిఖీ చేయించుకోవాలి.
- ట్యాంక్‌లో తేమ చేరకుండా జాగ్రత్తపడాలి.
- మైలేజీ 3% నుంచి 10% వరకు తగ్గే అవకాశం ఉంది.

- పెట్రోల్‌లో 20% ఇథనాల్ కలపడాన్ని వ్యతిరేకిస్తున్న ఉద్యమకారులు
- పెట్రోల్ బంక్‌ల్లో 100% పెట్రోల్ కూడా అందుబాటులో వుంచాలని డిమాండ్
- మైలేజీ కొద్దిగా తగ్గినా ఇంజిన్లకు ఇబ్బందిలేదంటున్న కేంద్రం
- 2016కు ముందు తయారైన ఇంజిన్లలో కొద్దిగా మార్పులు చేసుకుంటే సరిపోతుందంటున్న కేంద్రం
- తనపై వస్తున్న ఆరోపణలపై కోర్టును ఆశ్రయించిన నితిన్ గడ్కరీ




## రైతులకు లాభం





- చెరకు, మొక్కజొన్న, ధాన్యం వినియోగం
- రైతులకు అదనపు ఆదాయం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలపాటు











**హైదరాబాద్, నేటిధాత్రి:**

కాక్రోచ్ జనతాపార్టీ స్ఫూర్తితో మనదేశంలో మరో ఉద్యమం పురుడు పోసుకోబోతున్నది. కేం ద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ20 విధానం వల్ల పెట్రోల్ వాహనాలు దెబ్బతింటున్నాయనది ఈ ఉద్యమకారుల వాదన. పెట్రోల్‌లో 20% ఇథనాల్ కలపడాన్ని (ఈ20 పాలసీ) వ్యతి రేకిస్తూ ఇప్పుడు ఈ-20 జనతా పార్టీ పేరుతో సోషల్ మీడియాలో కొత్తగా పుట్టుకొచ్చిన పౌర ఉద్యమం. ఇది కేంద్ర ప్రభుత్వానికి పరోక్షంగా ఒక హెచ్చరికలా మారుతోంది. విని యోగదారుల హక్కులు, వాహనాల మైలేజ్ తగ్గుదలపై స్పష్టత కోరుతూ ఈ ఉద్యమం ఊపందుకుంది. పెట్రోల్ బంకుల్లో ఈ20 తో పాటు 100% స్వచ్ఛమైన పెట్రోల్ (ఈ0) కూడా అందుబాటులో ఉంచాలన్నది ఈ ఉద్యమకారుల డిమాండ్. ఇథనాల్ మిశ్రమం వల్ల ఇంజిన్ పై పడే ప్రభావం, మైలేజ్ తగ్గింపుపై స్పష్టమైన గణాంకాలను బహిర్గతం చేయాలని కోరు తోంది. "కాక్రోచ్ జనతా పార్టీ" స్ఫూర్తితో ప్రారంభమైన ఈ ప్రచారం, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఆగస్టు 4న ఢిల్లీలో భారీ పార్లమెంట్ మా ర్చ్‌కు ట్రాన్స్‌పోర్టర్స్, డ్రైవర్లు పిలుపునిచ్చారు. ఈ డిజిటల్ నిరసనలు ప్రజాసమస్యలపై ప్రభుత్వ విధానాలను పున్ణసమీక్షించేలా ఒత్తిడి తెస్తున్నాయి. అయితే, ఇథనాల్ కలపడం వల్ల ఎ లాంటి ఇంజిన్ నష్టం జరగదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది.

### రంగంలోకి అరవింద్ కేజ్రీవాల్

పెట్రోల్‌లో 20% ఇథనాల్ కలపడం వల్ల వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉ ధృతం చేశారు. ఈ అంశంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి, కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఢిల్లీలో ఒక భారీ సమావేశాన్ని శనివారం ఉదయం 11:30 గంటలకు న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. 2023 కంటే ముందు తయారైన దాదాపు 30 కోట్లవాహనాలలో ఈ20 ఇంధనాన్ని వాడటం వల్ల ఇంజన్లు దెబ్బతింటున్నాయని, మైలేజ్ భారీగా తగ్గుతోందని కేజ్రీవాల్ ఆరోపించారు. తానే స్వయంగా 9 వాహన తయారీ సంస్థల అధికారులతో మాట్లాడానని, అయితే కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ సంస్థలతో భయపెట్టడం వల్లే వారు ఈ నష్టాల గురించి బహిరంగంగా మాట్లాడలేకపోతు న్నారని విమర్శించారు. ఈ20 పెట్రోల్ ను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన 2 లక్షలకు పైగా ప్రజా పిటిషన్లను వచ్చే వా రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అందజేయనున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. ఇటీవల విద్యార్థులనిరసనల వల్ల ధర్మేంద్ర ప్రధాన్ ఎలాగైతే రాజీనామా చేయాల్సి వచ్చిందో, అదే తరహాలో దేశ వ్యాప్త ఉద్యమంగా మారకముందే ప్రధాని మోదీ ఈ ఈ20 సమస్యను పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో దేశవ్యాప్త నిపుణులు, కంటెంట్ క్రియేటర్లు, వాహనదారులు పాల్గని తదుపరి కార్యాచరణను ఖరారు చేయనున్నారు. మరోవైపు, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీ డీ) సభలోనూ ఆప్ కౌన్సిలర్లు "ఇథనాల్ కలపడం ఆపండి" అంటూ ప్లకార్డులతో భారీ నిరసన లు చేపట్టారు.

### పాతకార్ల యజమానులకు సమస్యలు

ఈ20 పెట్రోల్ (20% ఇథనాల్ మిశ్రమం) దేశవ్యాప్తంగా తప్పనిసరి చేయడం వల్ల వాహన దారులు, ముఖ్యంగా పాత కార్ల యజమానులు కొన్ని నిజమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం క్షేత్రస్థాయి పరిశోధనలను ఉటంకిస్తూ భారీ ఇంజిన్ నష్టాలు జరగవని వాదిస్తోంది. ఇథనాల్‌లో సాధారణ పెట్రోల్ కంటే తక్కువ శక్తి ఉంటుంది. దీనివల్ల వాహనాల మైలేజీ 3% నుండి 10% వరకు తగ్గుతోందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం మరియు వివిధ వినియోగదారుల సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ 2023 కంటే ముందు తయారైన వాహనాలు ఈ20 ఇంధనానికి అనుకూలంగా రూపొందించబడలేదు. ఇథనాల్ అనేది ఒక 'సా ల్వెంట్' (కరిగించే గుణం ఉన్నది) కావడం వల్ల, ఇది పాత ఇంజిన్లలోని రబ్బరు గొట్టాలు , ప్లాస్టిక్ భాగాలు, గ్యాస్కెట్లను కాలక్రమేణా దెబ్బతీస్తుంది. చాలా మంది వాహనదారులు ఇంజిన్ నాకింగ్ (శబ్దం రావడం), ఫ్యూయల్ ఫిల్టర్లు జామ్ అవ్వడం, మరియు కోల్డ్ స్టార్ట్ (ఉదయాన్నే బండి స్టార్ట్ అవ్వకపోవడం) వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

### సమస్యను ప్రభుత్వం విస్మరించలేదు

ప్రభుత్వం ఈ సమస్యను పూర్తిగా విస్మరించడం లేదు, కానీ వారు దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవడానికి సిద్ధంగా లేరు. లోక్‌సభలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, సురేష్ గోపి ఇచ్చిన వివరణల ప్రకారం ప్రభుత్వ వాదనలు ఈవిధంగా వున్నాయి. ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్ ఏఐ) మరియు ఐఓసీఎల్ చేసిన విస్తృత పరీక్షల్లో ఈ20 వల్ల ఇంజిన్లు పూర్తిగా దెబ్బతింటాయనడానికి ఎలాంటి ఆధారాలు లభించలేదని ప్ర భుత్వం స్పష్టం చేసింది. పాత వాహనాల్లో కేవలం స్వల్ప మైలేజ్ తగ్గుదల మినహా మరేం జరగదని పేర్కొంది. భారత్ తన ముడి చమురు అవసరాలలో 85% పైగా దిగుమతి చేసుకుంటుంది. ఈ20 విధానం వల్ల దేశానికి వేల కోట్ల రూపాయల దిగుమతి ఖర్చు ఆదా అవుతుంది. ఇథనాల్‌ను ప్రధానంగా చెరకు, మొక్కజన్న, మరియు పాడైపోయిన ధాన్యం నుండి తయారు చేస్తారు. దీనివల్ల దేశీయ రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని ప్రభుత్వం చెప్తోంది. ఇథనాల్ కలపడం వల్ల వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాలు (కాలుష్యం) భారీగా తగ్గుతాయి.

### నితిన్ గడ్కరీ వివరణ

ఈ20 ఇంధన వివాదంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంటులో (లోక్‌సభ మరియు రాజ్యసభ) అధికారికంగా స్పష్టమైన వివరణ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తోసిపుచ్చుతూనే, మైలేజీ తగ్గుదలపై ఆయన కీలక నిజాలను అంగీకరించారు. పార్లమెంట్‌లో గడ్కరీ స్వయంగా అంగీకరిస్తూ, ఈ20 పెట్రోల్ వాడటం వల్ల వాహనాల మైలేజీ 2% నుండి 6% వరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఇథనాల్ లో ఉండే క్యాలరీల విలువ సాధారణ పెట్రోల్ కంటే తక్కువగా ఉండటమే దీనికి ప్రధాన కారణమని వివరించారు. ఈ20 వల్ల ఇంజిన్లు పూర్తిగా దెబ్బతింటున్నాయనే ఆరోపణలను ఆయన తీవ్రం గా ఖండించారు. ఇవన్నీ "తప్పుడు ప్రచారాలు" అని కొట్టిపారేశారు. ఏఆర్ ఏఐ, ఎస్ ఐఏఎం, మరియు ఐఓసీఎల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన విస్తృత పరిశోధనలలో ఈ20 వల్ల ఎలాంటి ఇంజిన్ ఫెయిల్యూర్స్ లేదా అసాధారణ అరుగుదల జరగలేదని నిరూపితమైందని స్ప ష్టం చేశారు. దేశంలో ప్రస్తుతం 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకు పైగా పెట్రోల్ కార్లు ఎలాంటి పెద్ద సమస్యలు లేకుండా నడుస్తున్నాయని తెలిపారు. అయితే, 2016 కంటే ముందు తయారైన (బీఎస్-3) పాత వాహనాలలో కొన్ని రబ్బరు భాగాలు, గ్యాస్కెట్లు మార్చాల్సి రావచ్చునని అంగీకరించారు. దీనిని సాధారణ సర్వీసింగ్ సమయంలోనే సులభంగా మార్చుకోవచ్చని సూచించారు. ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు మెరుగైన యాక్సిలరేషన్ మరియు సాఫీగా సాగే రైడ్ క్వాలిటీ లభిస్తుందని పేర్కొన్నారు. సాధారణ ఇంధనంతో పోలిస్తే ఈ20 వల్ల పర్యావరణానికి హాని చేసే కార్బన్ ఉద్గారాలు దాదాపు 30% వరకు తగ్గుతాయని గడ్కరీ వివరించారు. ఈ20 పాలసీ విషయంలో సోషల్ మీడియాలో తనపై మరియు తన కుటుంబంపై కావాలనే వ్యక్తిగత ఆరోపణలు, మార్ఫింగ్ మీమ్స్ వేస్తున్నారని గడ్కరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజానికి ఈ ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్‌ను రన్ చేస్తోంది కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రిత్వ శాఖ అని ఆయన స్పష్టం చేశారు. తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారానికి వ్యతిరే కంగా మెటా (ఫేస్‌బుక్), ఎక్స్ (ట్విట్టర్), గూగుల్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం పూర్తి స్థాయి శాస్త్రీయ పరీక్షలుజరిపిన తర్వాతే ఈ విధానాన్ని అమలు చేసిందని, కాబట్టి వాహనదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవస రం లేదని గడ్కరీ హామీ ఇచ్చారు.

మీ కారు లేదా బైక్ ఏప్రిల్ 2023 తర్వాత తయారైతే, దాని ఫ్యూయల్ క్యాప్ లేదా ఆర్సీ బుక్ పై " ఈ20 కంపాటబుల్" అని ఉంటుంది, కాబట్టి ఎలాంటి భయం లేదు. మీది పాత వాహనం అయితే, పెట్రోల్ ట్యాంక్‌లో తేమ చేరకుండా చూసుకోండి. ఎందుకంటే ఇథనాల్ నీటిని త్వరగా ఆకర్షిస్తుంది, దీనివల్ల ట్యాంక్ తుప్పు పడుతుంది. సర్వీసింగ్ సమయంలో ఫ్యూయల్ లైన్స్ మరియు ఫిల్టర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయించుకోవాలి.

**మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చెయ్యండి**




"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999




22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శనివారం 01-08-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 115 రూ॥ 6.00




# ఆప్త మిత్రుడిని కోల్పోయా: కేసీఆర్

పెద్ది మృతిపై తీవ్ర సంతాపం.కుటుంబానికి పార్టీ అండ





హైదరాబాద్, నేటిధాత్రి:
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రుడిని, ఉద్యమ సహచరుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ పట్ల అపారమైన విధేయతతో పనిచేసిన పెద్ది మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని అన్నారు. పెద్ది కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన కేసీఆర్.. కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలు

## 2 నుంచి 4 వరకు ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, నేటిధాత్రి:
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా ఆగస్టు 2 నుంచి 4 వరకు నగరంలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మహంకాళి ఆలయం పరిసరాల్లోని ప్రధాన రహదారులను తాత్కాలికంగా మూసివేసి, ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించనున్నారు. భక్తుల కోసం 14 ప్రత్యేక పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని పోలీసులు సూచించారు.

# ఉపాధి, ఉద్యోగాల కల్పనపై సీఎం దృష్టి



- టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత
- డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ
- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ , నేటిధాత్రి:
విదేశీ ఉద్యోగాల కోసం వెళ్లే యువతకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ మేళాల నిర్వహణతో పాటు పాస్‌పోర్టు నుంచి ఉపాధి కల్పన వరకు పూర్తి బాధ్యతను టామ్‌కాం తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విదేశాల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.
శక్తి శాఖపై మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విదేశీ ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణా కార్యక్రమాలపై పలు కీలక సూచనలు చేశారు.

### ఏజెంట్ల చేతిలో మోసాలకు అడ్డుకట్ట

ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు మధ్యప్రాచ్య దేశాలకు వెళ్తున్నారని సీఎం తెలిపారు. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే క్రమంలో పలువురు ఏజెంట్ల చేతిలో మోసపోయి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విదేశాలకు వెళ్లే కార్మికులకు పాస్‌పోర్టులు ఇప్పించడం నుంచి ఆయా దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకు టామ్‌కాం బాధ్యత తీసుకోవాలని సూచించారు. విదేశీ మ్యాన్‌పవర్ కంపెనీలతో టామ్‌కాం ఒప్పందాలు చేసుకోవాలని తెలిపారు.
విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న వారికి సమస్యలు ఎదురైతే ఆయా కంపెనీలతో చర్చించి పరిష్కరించే అవకాశం ఉంటుందని సీఎం పేర్కొన్నారు. కార్మికులను విదేశాలకు పంపించే ఏజెంట్ల వివరాలు సేకరించాలని, వారి ద్వారా వెళ్లే ప్రతి వ్యక్తి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.
ఈ వ్యవహారాల పర్యవేక్షణ కోసం టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### స్కిల్ యూనివర్సిటీల్లో పరిశోధన కేంద్రాలు

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అవసరమైన పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. జర్మన్, జపనీస్, కొరియన్, చైనీస్, రష్యన్ తదితర విదేశీ భాషలను నేర్చుకునేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
భాషా శిక్షణ కోసం స్థానిక నిపుణులతో పాటు ఆయా దేశాలకు చెందిన శిక్షకులను తీసుకురావాలని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో పచ్చదనం పెంచేందుకు రీలొకేట్ చేసిన చెట్లను నాటాలని సూచించారు.
ఉన్నత విద్య కోసం అందించే విదేశీ స్కాలర్‌షిప్‌ల తరహాలోనే బ్లూ కాలర్ ఉద్యోగాలకు శిక్షణ పొందే వారికి కూడా స్కాలర్‌షిప్‌లు అందించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

### ఏటీసీల్లో ఆధునిక కోర్సులు

ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలని సీఎం సూచించారు.
చదువుతో పాటు ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా విద్యార్థులకు స్టైఫండ్ లభించడంతో పాటు భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల్లో ఎలక్ట్రిక్ వాహనాల సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. ఈవీల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వాటి నిర్వహణకు నిపుణుల అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం పెరుగుతున్నందున డ్రోన్ టెక్నాలజీ శిక్షణ అవసరమని తెలిపారు.

### నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు ప్రాధాన్యం

దేశీయంగానే కాకుండా విదేశాల్లోనూ నర్సుల సేవలకు భారీ డిమాండ్ ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నర్సుల అవసరం అధికంగా ఉందని పేర్కొన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలకు అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో సీఎం ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీధర్, శక్తి శాఖ కార్యదర్శి హరిచందన, ఉపాధి శిక్షణ డైరెక్టర్ నిర్మలా కాంతి వెస్లీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నీటి సంద్రంగా మారిన నర్సంపేట









- పెద్ది సుదర్శన్ రెడ్డికి అశ్రునయనాలతో తుది వీడ్కోలు
- కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్, హరీశ్‌రావు.. బీఆర్ఎస్ నేతల నివాళులు

నర్సంపేట, నేటిధాత్రి:
తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి నర్సంపేటలో వేలాదిమంది అశ్రునయనాలతో తుది వీడ్కోలు పలికారు. ఆయన పార్థివదేహాన్ని సందర్శించేందుకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంతో నర్సంపేట పట్టణం కన్నీటి సంద్రంగా మారింది.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి టి. హరీశ్‌రావు ప్రత్యేకంగా నర్సంపేటకు చేరుకుని పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.
అంతిమయాత్రలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, ఉద్యమ సహచరులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ నేతలు నివాళులర్పించారు.
పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన అంతిమయాత్రలో ప్రజలు అడుగడుగునా పూలవర్షం కురిపించారు. “పెద్ది అమర్ హై”.. “జై తెలంగాణ”.. “పెద్ది అన్న అమర్ హై” నినాదాలతో నర్సంపేట మార్మోగింది. మహిళలు, రైతులు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.
కుటుంబ సభ్యుల రోదనలు, కార్యకర్తల భావోద్వేగాలు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. ప్రజలతో మమేకమైన నాయకుడిని కోల్పోయామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ జనసందోహం నేపథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి అంతిమయాత్రను ప్రశాంతంగా నిర్వహించారు.

# అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్ సేవలు

- తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో జారీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం మరో కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల పూర్తి వివరాలతో కూడిన ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు.
కుటుంబ సభ్యుల వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు.

### అన్ని చోట్ల చెల్లుబాటు

ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడంతో పాటు, సేవలను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు.
ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించిన అవసరాల కోసం ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

# నేటిధాత్రి కథనానికి స్పందించిన అధికారులు

- మద్దెలకుంట చెరువును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్, ఆర్డీఓ
- హద్దులు నిర్ధారించే వరకు వెంచర్ పనులు నిలిపివేయాలని ఆదేశాలు



వరంగల్, నేటిధాత్రి:
నేటిధాత్రి పత్రికలో ప్రచురితమైన “చెరువును కాపాడండి మహాప్రభో...” కథనానికి జిల్లా అధికారులు వెంటనే స్పందించారు. వరంగల్ దేశాయిపేట--పైడిపల్లి ప్రధాన రహదారిపై ఉన్న మద్దెలకుంట చెరువును శుక్రవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), వరంగల్ ఆర్డీఓ, ఇరిగేషన్ శాఖ, ఫిషరీస్ శాఖ, వరంగల్ తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
చెరువు పరిస్థితిని పరిశీలించిన అధికారులు, చెరువు హద్దులను పూర్తిగా నిర్ధారించి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసే వరకు ఎలాంటి రియల్ ఎస్టేట్ వెంచర్ పనులు చేపట్టరాదని సంబంధిత వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
చెరువు ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న విస్తీర్ణాన్ని పరిశీలించి, ఆక్రమణలు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. చెరువును పరిరక్షించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్, ఫిషరీస్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపడతాయని పేర్కొన్నారు.
నేటిధాత్రి కథనంపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడంతో స్థానిక మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువును పూర్తిస్థాయిలో రక్షించి ఆక్రమణలను


చెరువును కాపాడండి మహాప్రభో...

అరికట్టాలని వారు అధికారులను కోరారు.

# ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రక్రియ ప్రారంభం




హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం మరో కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల పూర్తి వివరాలతో కూడిన ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు.
కుటుంబ సభ్యుల వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు.

### అన్ని చోట్ల చెల్లుబాటు

ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడంతో పాటు, సేవలను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు.
ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించిన అవసరాల కోసం ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

# ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం.. పాలకులకు పట్టింపు లేదా?

▶▶గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనుగొనడంలో ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యం...

▶▶ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోకుండా.. తూతూ మంత్రంగా అధికారులు,ప్రజాప్రతినిధుల చర్యలు..

▶▶అధికారులు,ప్రజాప్రతినిధుల తీరుపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ధ్వజం.

▶▶చెరువులు,నాలాలు, మ్యాన్‌హోళ్ల వద్ద కనీస జాగ్రత్తలు ఏవీ...



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాలకుల తీవ్ర నిర్లక్ష్యానికి, జీహెచ్ఎంసీ అధికారుల అలసత్వానికి అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, అల్లఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యం చెందడం వల్లే నియోజకవర్గంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.నాలుగు రోజులుగా లభించని ఆచూకీ:కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద రక్షణ లేక ప్రమాదకరంగా మారిన నాలాలో పడి బాలయ్య (70) అనే వృద్ధుడు గల్లంతై నాలుగు రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఆచూకీ కనుగొనలేకపోవడం ప్రభుత్వ దయనీయ స్థితికి అద్దం పడుతోందన్నారు. ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ జీహెచ్ఎంసీ, పోలీస్, ఎన్‌డీఆర్ఎఫ్, హైడ్రా యంత్రాంగం గాలింపు చర్యల్లో విఫలమయ్యాయని ఎద్దేవా చేశారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు శుక్రవారం ఘటనా స్థలాన్ని పరిశీలించి, అధికారులు, పాలకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు.ప్రమాదాలు జరిగినప్పుడే ప్రకటనలు:ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతి వర్షాకాలం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెరిచి ఉన్న నాలాలు, కనీస మూతలు లేని మ్యాన్‌హోళ్ల వద్ద కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడమే ఈ ప్రమాదాలకు కారణమని విమర్శించారు. గతంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ అధికారులు గుణపాఠం నేర్చుకోకపోవడం దారుణమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే నాలాల వెంట రెయిలింగ్స్ ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలకడం, ఆ తర్వాత దాన్ని విస్మరించడం ప్రజాప్రతినిధులకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. కేవలం బాధితులను పరామర్శించి, ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లే సంస్కృతికి స్వస్తి పలకాలని హితవు పలికారు.తక్షణమే బాధితులకు న్యాయం చేయాలి: అధికారులు, పాలకులు తక్షణమే నిద్రమత్తు వీడి గాలింపు చర్యలను తీవ్రతరం చేసి బాలయ్య ఆచూకీ కనుగొనాలని, ఆ ఆపదలో ఉన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ ప్రమాదకరంగా ఉన్న నాలాలు, మ్యాన్‌హోళ్లు ఉన్నాయో గుర్తించి, వెంటనే శాశ్వత ప్రాతిపదికన భద్రతా చర్యలు చేపట్టాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, సంగారెడ్డి, జనార్దన్ గౌడ్, ఎం.డీ. సలీం, శ్రీనివాస్ రెడ్డి, రాములు, చారి, చందర్ రావు, శభన, అంజి యాదవ్, అనంత రెడ్డి, రాజశేఖర్, గౌతమ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాకలి ఎస్సీ సాధన సమితి మండల అధ్యక్షుడిగా బాలరాజు ఎన్నిక



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన వావిళ్ల బాలరాజును సాకలి ఎస్సీ సాధన సమితి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి సమితి జిల్లా అధ్యక్షురాలు గోపరాజు సాంబలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా భువనగిరి రాజు, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల రాజు, కోశాధికారిగా జయ్యారపు తిరుపతి, సలహాదారులుగా కొత్త శీను, ఓజ్జా గోవర్ధన్, కంచర్ల సదానందంను ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు వావిళ్ల బాలరాజు మాట్లాడుతూ రజక సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సిరిసిల్ల పురపాలక సంఘ సాధారణ సమావేశం

▶▶సిరిసిల్లలో 24 అజెండా అంశాలకు ఆమోదం...




**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల పురపాలక సంఘ సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన నిర్వహించారు. ప్రజల అవసరాలు, పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన 25 అజెండా అంశాలను సమావేశంలో ప్రవేశపెట్టగా, సభ్యులతో చర్చించిన అనంతరం 24 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు చైర్‌పర్సన్ తెలిపారు.రాబోయే వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్ల కోసం సుమారు రూ. 20 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో భాగంగా స్ప్రేయింగ్ యంత్రాల కొనుగోలు, దోమల నివారణకు రసాయనాల కొనుగోలు, ఫాగింగ్ యంత్రాల మరమ్మతులు, పారిశుధ్య కార్మికులకు అవసరమైన హ్యాండ్ గ్లౌజ్‌ల కొనుగోలుకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పట్టణంలోని పవర్ బోర్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని కూడా తీర్మానించినట్లు తెలిపారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి. ఖాదిర్ ఫాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**కేసముద్రం, నేటిధాత్రి:** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఈఎస్‌సీఐ ఆడిటోరియంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమ--నాగేశ్వర్‌రావుతో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలన, పట్టణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజా సేవల మెరుగుదల, అభివృద్ధి ప్రణాళికల అమలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వేముల భారతి, తరాల వీరేష్ యాదవ్, బానోత్ విజయ, కానుకల సుభద్ర, వల్లందాస్ ఉమా, పురం రాజమణి, బానోత్ అరుణకుమారి, మేకల శారద, పాయురాల శరత్, ఆగే రాము, దూదపాక కృష్ణ, రావుల వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనపై టీడీపీ ప్రచారం

▶▶అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఇంటింటికీ కరపత్రాల పంపిణీ...

**విజయవాడ, నేటిధాత్రి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు.రైతు భరోసా, పేదలకు గృహ నిర్మాణం, మహిళా సంక్షేమ పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను ప్రజలకు వివరించారు.మాజీ గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మార్గదర్శకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు.గ్రామ టీడీపీ అధ్యక్షుడు మండల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసమే తమ బలమని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని తెలిపారు.తెలుగు యువత ఉపాధ్యక్షుడు చల్లగాలి సునీల్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని, ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు చేర్చడంతో పాటు పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకుడు చిలువూరి ప్రభాకర్, తెలుగు యువత గ్రామ అధ్యక్షుడు కొమ్ము ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు రోడ్లు తెగిపోవడంతో పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

▶▶మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్...





**జగిత్యాల, నేటిధాత్రి:** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో ధర్మపురి మండలం నర్సయ్యపల్లి -- కొత్త కొరండ్లపల్లి, మధ్య కల్వర్టు లు తెగిపోవడంతో పాటు ఆకసాయిపల్లి -- నాగారం గ్రామాల మధ్య రోడ్‌డ్యామ్ బ్రేచ్ కావడంతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.దెబ్బతిన్న కల్వర్టు, రోడ్‌డ్యామ్ ప్రాంతాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేయాలని, తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాకపోకలు సాగించవద్దని, ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీస్,రెవెన్యూ శాఖల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.అదేవిధంగా బుద్దేశ్ పల్లి గ్రామ పరిధిలోని చెరువు మత్తడిని పరిశీలించి వరద ఇన్ ఫ్లో పరిస్థితి గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సి.ఎం.ఆర్. వెంటనే పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరాను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ఆర్ఎం రైస్ మిల్‌ను మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మిల్లుల్లో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ సీఎంఆర్‌ను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సిఎంఆర్ సరఫరా పూర్తి చేయడం ప్రతి మిల్లర్ బాధ్యత అని, ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,రైస్ మిల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎంపీడీఓకు ఘన సన్మానం



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండల ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ గౌడ్ పదవీ విరమణ సందర్భంగా శనివారం దుబ్బపల్లిలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ప్రభుత్వ సేవలో ఆయన నిబద్ధతతో పనిచేస్తూ మండల అభివృద్ధికి విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ తనకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజా రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాపురావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఒడిశాలో సూట్‌కేసులో మృతదేహం

▶▶విశాఖ యువతి సంధ్యగా గుర్తింపు...

▶▶ప్రియుడిని అరెస్టు చేసిన పోలీసులు...

**విశాఖపట్నం, నేటిధాత్రి:**విశాఖకు చెందిన యువతి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఒడిశాలోని రాయగడలో సూట్‌కేసులో లభ్యమైన మృతదేహం విశాఖకు చెందిన సంధ్యదిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఒడిశా పోలీసులు నిందితుడు బొలిశెట్టి సురేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. పెళ్లి విషయమై సంధ్యతో జరిగిన గొడవ నేపథ్యంలోనే ఆమెను హత్య చేసినట్లు నిందితుడు పోలీసుల ఎదుట అంగీకరించినట్లు అధికారులు తెలిపారు.హత్య అనంతరం మృతదేహాన్ని సూట్‌కేసులో పెట్టి విశాఖలోని జ్ఞానాపురం రైల్వే స్టేషన్ నుంచి రైలులో రాయగడకు తీసుకెళ్లి అక్కడ పడేసినట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుడు సురేశ్ పోలీసు వాహనానికి ఔట్‌సోర్సింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. సూట్‌కేసులో లభ్యమైన మృతదేహం ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన ఒడిశా పోలీసులు అది విశాఖకు చెందిన యువతిదని గుర్తించారు.కంచరపాలెం పోలీసుల సహకారంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఒడిశా పోలీసులు కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

▶▶జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్....



**మంచిర్యాల, నేటిధాత్రి:** వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ప్రతిరోజు చెత్త సేకరణ,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు.త్రాగునీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలోని చెరువును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు.చెరువు పరిస్థితి,నీటి నిల్వలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,సిబ్బంది హాజరు,పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.లబ్ధిదారులు తమ ఇండ్లను నిర్ణీత విస్తీర్ణంలో త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు,పారిశుధ్య నిర్వహణ, ఓ.పి.,ల్యాబ్,మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్,పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేసే విధంగా అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో అనామొలీస్ ఎక్కువగా ఉన్నాయని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. నోటీసుల విషయంలో ఓటర్లు కంగారు పడవలసిన అవసరం లేదని,నోటీసులో పేర్కొన్న ధ్రువపత్రాలను సమర్పించడం ద్వారా ఓటు హక్కును పొందవచ్చని తెలిపారు.డబుల్,డెత్,షిఫ్ట్ అయిన వారి ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుందని, ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు అందించని వారిని గుర్తించి బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా ఫారాలను బూత్ స్థాయి అధికారులకు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ఒక పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 ఓటర్లకు మించకుండా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ,ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదారం ఆశ్రమ హాస్టల్‌లో సమస్యలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహాముత్తారం మండలం మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ మరమ్మతులకు రూ. 10 లక్షలు మంజూరైనప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్‌కు పెయింటింగ్, విద్యుత్ వైరింగ్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్ల




ఏర్పాటు వంటి పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. తాగునీటిలో పురుగులు ఉండటం, ఫ్యాన్లు లేక దోమల మధ్య విద్యార్థులు నిద్రిస్తున్నారని, మెనూ ప్రకారం భోజనం అందడం లేదని విద్యార్థులు వాపోయారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకుని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక సౌకర్యాలు కల్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కోరారు.

## 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల రద్దు

▶▶నామినేటెడ్ సభ్యుల తొలగింపు.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్‌లో విశ్వవిద్యాలయాల పాలనలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. రాష్ట్రంలోని 19 విశ్వవిద్యాలయాల పాలక మండళ్లను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన నామినేటెడ్ సభ్యులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.క్లాజ్-2 కింద నియమితులైన పాలక మండలి సభ్యులపైనే ఈ నిర్ణయం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదవీ రీత్యా కొనసాగుతున్న సభ్యులకు ఎలాంటి మార్పు ఉండదని పేర్కొంది. క్లాజ్-1 కింద ఉన్న ఎక్స్-అఫిషియో సభ్యులు యథావిధిగా కొనసాగుతారని వెల్లడించింది.విశ్వవిద్యాలయాల పాలక మండళ్ల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయానికి (ఏయూ) కొత్త పాలక మండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని మిగిలిన విశ్వవిద్యాలయాల్లో కూడా త్వరలోనే కొత్త పాలక మండళ్ల నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న స్కూటీ

▶▶ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

**విశాఖపట్నం, నేటిధాత్రి:** విశాఖ నగరంలోని లంకెలపాలెం-అగనంపూడి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున స్కూటీ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న డివైడర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరిలో సాయి అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, బాలు అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన బాలు ప్రస్తుతం స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.మృతుడు, క్షతగాత్రుడు ఇద్దరూ అగనంపూడి గల్లవానిపాలెం ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దువ్వాడ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయి మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

▶▶తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

**కర్నూలు, నేటిధాత్రి:**శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, సంపూర్ణ పోషణకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి ప్రగడ విజయ తెలిపారు.జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాధాన్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.ప్రసవం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు.వారోత్సవాల సందర్భంగా కౌన్సెలింగ్, గ్రామసభలు, అవగాహన ర్యాలీలు, గృహ సందర్శనలు, ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించి తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు.

## ప్లాస్టిక్ భూతంతో అవగాహన



**నడికూడ ,నేటిధాత్రి:** మండలంలోని ఎంపీయూపీఎస్ పులిగిల్ల పాఠశాలలో విద్యార్థులతో "ప్లాస్టిక్ భూతం" పేరుతో వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, మానవ ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలను స్కిట్ ద్వారా వివరించారు. ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్‌రెడ్డి గుడ్డ, కాగిత సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ ప్లాస్టిక్ వల్ల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు రాజేష్, స్వరూపరాణి, విద్యా వాలంటీర్ నిరోషా పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గుల్షన్‌నగర్ నాలా శుభ్రం



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** గుల్షన్‌నగర్ బస్తీలో చెత్తాచెదారంతో నిండిపోయిన ప్రధాన నాలాను జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బంది శుక్రవారం పూర్తిగా శుభ్రం చేశారు. స్థానిక నాయకుడు ఆంజనేయులు సాగర్ సమస్యను మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఆదేశాలతో ఏఈ రాకేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పూడిక, చెత్తను తొలగించింది. పనులు పూర్తికావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్పందించి చర్యలు తీసుకున్న డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, ఏఈ రాకేష్, శానిటేషన్ సిబ్బందికి ఆంజనేయులు సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## ఉద్యమవీరుడు సుదర్శన్‌రెడ్డికి నివాళి



**చిట్యాల, నేటిధాత్రి:** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ పౌర సరఫరాల శాఖ చైర్మన్, తెలంగాణ ఉద్యమవీరుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతికి సంతాపంగా చిట్యాల మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్‌బాబు, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకు బీఆర్ఎస్ శుభాకాంక్షలు



**అనంతగిరి, నేటిధాత్రి:** అనంతగిరి పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం. ఏడుకొండలను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షుడు ఎండి. అఫ్జల్, మాజీ సర్పంచ్ పందిరి వీరయ్య, మాజీ ఎంపీటీసీ బానోతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన బైరి లింగయ్య గేదె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. మేతకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు బాధితుడు తెలిపారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 50 వేల వరకు ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనపై స్పందించి తగిన విచారణ జరిపి రూ. 50 వేల నష్టపరిహారం అందించి తనకు న్యాయం చేయాలని లింగయ్య కోరారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఐడీబీఐ సహకారంతో ఎంఎన్‌జే ఆసుపత్రి, ఓమెగా ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్, కంటి నిర్ధారణ వైద్య శిబిరాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని, ఆగస్టు 4న మరో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల అధికారుల పై చర్యలు తీసుకోవాలి



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మహాముత్తారం మండలం మాదారం ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్, డీటీడబ్ల్యూఓపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐసా జిల్లా కార్యదర్శి బందు సుజాత రాష్ట్ర మంత్రి దుదిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని, పామాయిల్ వినియోగిస్తున్నారని, స్నాక్స్ ఇవ్వడం లేదని, బాత్రూమ్‌లు, ఫ్యాన్ల వంటి కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సమస్యలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఆర్డీవో వెంకన్నకు ఘన సత్కారం



**పరకాల, నేటిధాత్రి:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో రాష్ట్రంలో రెండో స్థానం సాధించిన సందర్భంగా పరకాల ఆర్డీవో డి.ఎస్. వెంకన్నను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు. పరకాల ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ఆల్ పొలిటికల్ పార్టీస్ సమావేశం అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. జయంతిలాల్ శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో ఈ ఘనత సాధ్యమైందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్



**కోదాడ, నేటిధాత్రి:** గంజాయి విక్రయానికి సిద్ధమవుతున్న ఇద్దరు వ్యక్తులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 2 కిలోల గంజాయి, ఓ బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోదాడ పట్టణంలోని దుర్గాపురం క్రాస్‌రోడ్డు సమీపంలోని మామిడి తోటలో గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి నిర్వహించి ఆవిడి రాఘవ(27), పంది వినోద్(24)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గంజాయి సరఫరా చేసిన వారితో పాటు ఇతర ప్రమేయం ఉన్న వారి కోసం దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## సీపీఎం శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి



**పరకాల, నేటిధాత్రి:** పరకాలలో ఆగస్టు 1, 2 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం అమరధామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రజా సమస్యలు, పార్టీ సిద్ధాంతాలపై శిక్షణ తరగతుల్లో చర్చిస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బొచ్చు కళ్యాణ్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యంపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**నడిగూడెం, నేటిధాత్రి:** నడిగూడెం మండలానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మాట్లాడుతూ ప్రజలు కొత్త బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మంత్రి ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, నడిగూడెం నుంచి మోతె వరకు బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లింగన్న ఆశయాల సాధనకు కృషి చేయాలి



**గుండాల, నేటిధాత్రి:** అమరుడు లింగన్న ఆశయాల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ముక్తి సత్యం, కోరం సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం రోళ్లగడ్డ గ్రామంలో లింగన్న ఏడో వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగన్న గిరిజనులు, పేదల హక్కుల కోసం చేసిన పోరాటాలను స్మరించుకుని, ఆయన చూపిన మార్గంలో ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ అలర్ట్.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి





**కేసముద్రం, నేటిధాత్రి:** వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని మండల స్పెషల్ ఆఫీసర్, డీఆర్డీఏ పీడీ మధుసూదన్‌రాజు సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలు, వాగులు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ అంతరాయాల నివారణ, అత్యవసర సేవలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి, సీఐ సత్యనారాయణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మిర్చి రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి



**కేసముద్రం, నేటిధాత్రి:** మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి విక్రయించిన రైతులకు బకాయిలు వెంటనే చెల్లించి, సంబంధిత వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని ఎంసీపీఐ(సి) జిల్లా కార్యదర్శి మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ ట్రేడర్స్‌కు చెందిన వ్యాపారి రైతులకు రూ. 22.56 లక్షల బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా మార్కెట్ అధికారులు స్పందించలేదని విమర్శించారు. నిబంధనల ప్రకారం బాధ్యుల నుంచి బకాయిలు వసూలు చేసి రైతులకు చెల్లించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పంటల్లో చీడపీడలపై అప్రమత్తంగా ఉండాలి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** వర్షాల నేపథ్యంలో వరి, పత్తి పంటల్లో చీడపీడలు, తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలంలోని పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఆకుముచ్చ తెగులు, రసం పీల్చే పురుగులు, మొగి పురుగు నివారణకు వ్యవసాయ శాఖ సూచించిన మందులను వినియోగించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** చట్టాలపై అవగాహన ఉండటం వల్ల ప్రతి వ్యక్తి తన హక్కులను తెలుసుకుని వాటిని వినియోగించుకోగలడని లోక్ అదాలత్ సభ్యులు తెలిపారు. తంగళ్లపల్లి మండలం మండపల్లిలోని మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత న్యాయ సేవలు, చట్టపరమైన హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కే.ఎస్. మల్లేశం యాదవ్, న్యాయవాదులు, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జపాన్ బృందం డ్రైవింగ్ శిక్షణ కేంద్రం సందర్శన



**తంగళ్లపల్లి, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం పొద్దునవల్లిలోని ఇంటర్నేషనల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను జపాన్ ప్రతినిధుల బృందం శుక్రవారం సందర్శించింది. భారతీయ ప్రొఫెషనల్ డ్రైవర్లకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో శిక్షణ విధానం, మౌలిక సదుపాయాలు, నిర్వహణ ప్రమాణాలను పరిశీలించింది. హనావిస్టా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు సంస్థతో దీర్ఘకాలిక భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి దేవునిరి శ్రీనివాస్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, ఐటీడీఆర్ ప్రిన్సిపాల్ దొరై మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి



**సూర్యాపేట, నేటిధాత్రి:** విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ యువజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 8 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని కోరారు. ఫీజు బకాయిల కారణంగా విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇంజినీరింగ్ విద్యార్థులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జయంతి లాల్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు



**పరకాల, నేటిధాత్రి:** శివాజీ యువసేన గౌరవ అధ్యక్షుడు రాజ్‌పురోహిత్ జయంతి లాల్ జన్మదినం సందర్భంగా శుక్రవారం పరకాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడంతో పాటు యువసేన నాయకులు రక్తదానం చేశారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జయంతి లాల్ మాట్లాడుతూ సమాజ సేవే శివాజీ యువసేన లక్ష్యమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో యువసేన నాయకులు, ఉపాధ్యాయులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ మహిళా మోర్చా జిల్లా కమిటీ ప్రకటింపు



**సిరిసిల్ల, నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా నూతన జిల్లా కమిటీని శుక్రవారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి కమిటీ సభ్యులను ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులతో పాటు వివిధ బాధ్యతలకు నాయకులను నియమించారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

## ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించాలి

**రైతులను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు కలవాలి... ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి... తెలంగాణ జలసిరి కింద ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ఇంకుడు గుంతల కోసం ఏర్పాట్లు చేయాలి... ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తి చేయించాలి... ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష...**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** ఎల్ నినో ప్రభావంపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటలు, తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ ఏఈలు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో సాగు విస్తీర్ణం, ప్రస్తుతం ఏ ఏ పంటలు వేశారో ఆరా తీశారు. అన్ని మండలాల్లో భూగర్భ జలాల పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహనకల్పించాలని సూచించారు. పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆయిల్ పామ్, పండ్ల తోటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు, మొక్కలు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సంయుక్తంగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం రైతులకు అవగాహన సమావేశాలు మరిన్ని నిర్వహించాలని స్పష్టం చేశారు.

**ప్రతి కార్యాలయంలో ఉండాలి.....** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో తెలంగాణ జలసిరి కింద జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రెసిడెన్షియల్, ఇతర విద్యాలయాల్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి.. పనులు మొదలు పెట్టాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో అన్ని భవనాలు, ఇండ్లలో ఇంకుడు గుంతలు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన భవనాల అనుమతిలో ఇంకుడు గుంతలు ఉంటేనే పర్మిషన్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు బోర్ వెల్స్ రీచార్జ్ పనులు ముమ్మరంగా చేయించాలని తెలిపారు. భూ గర్భ జలాల లభ్యత, భవిష్యత్తు అవసరాలపై రైతులకు వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సంయుక్తంగా అవగాహన కల్పించి.. ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పంట కుంటలు (పామ్ పాండ్), ఊట కుంట (పర్కొలేషన్ ట్యాంక్) పూర్తి చేయాలని ఆదేశించారు. వాన నీటిని సంరక్షిస్తే భవిష్యత్ లో ఎంతో మేలు చేకూరుతుందని, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు.

**లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలి....** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ప్రారంభమైన నిర్మాణాలు, పూర్తయిన ఇండ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. రెండో దశలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. ఇండ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ సామగ్రి అందుబాటులో పెట్టడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ. సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి జయశీల అధికారులు ఉన్నారు.

# నేటిధాత్రి 9
NETI DHATHRI



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....





మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ూ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ూ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!

ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.



విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్లగ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండి ఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# పార్లమెంట్‌ను సాగనివ్వని...లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్!



నేటిధాత్రి డెస్క్ :
పార్లమెంట్ సమావేశాలు మరోసారి ప్రతిష్ఠంభనలో చిక్కుకున్నాయి. సమావేశాలు ప్రారంభమై వారం దాటినా ఉభయ సభల్లో సాధారణ శాసన కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. పేపర్ లీక్ నిరోధక బిల్లు మినహా ఇతర కీలక అంశాలపై చర్చ జరగలేదు. గత పార్లమెంట్ సమావేశాల మాదిరిగానే ఈసారి కూడా అధికార, ప్రతిపక్షాల మధ్య నెలకొన్న తీవ్ర విభేదాలు సభా కార్యక్రమాలకు ఆటంకంగా మారాయి.

జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనల సందర్భంగా పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, టియర్ గ్యాస్, పెల్లెట్ గన్స్ వినియోగించారన్న ఆరోపణలపై ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని పట్టుబడుతున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సభలో, సభ వెలుపల నిరసనలు కొనసాగిస్తున్నాయి. ప్లకార్డులతో ఆందోళనలు చేపడుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ఫలితంగా ఉభయ సభలు వరుసగా వాయిదా పడుతున్నాయి.

జంతర్‌మంతర్ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. విద్యార్థులపై బలప్రయోగం చేయడాన్ని ప్రతిపక్ష పార్టీలు, మానవ హక్కుల సంఘాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసన హక్కును అణచివేయడం సరికాదని అవి వాదిస్తున్నాయి. మరోవైపు ఆ ఘటనలో పలువురు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరికి తలకు గాయాలు కాగా, మరికొందరు రక్తస్రావంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. గాయపడిన పోలీసుల గురించి ఎవరూ మాట్లాడడం లేదని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిరసనల సమయంలో పోలీసులు ఒకేసారి రెండు రకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటారు. ఒకవైపు చట్టం–శాంతిభద్రతలను కాపాడాల్సి ఉంటుంది. మరోవైపు తమ ప్రాణాలను రక్షించుకోవడంతో పాటు పై అధికారుల భద్రతను కూడా చూసుకోవాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు లాఠీఛార్జ్‌కు దిగాల్సి వస్తుందని పోలీసులు చెబుతున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో అవసరానికి మించి బలప్రయోగం జరిగిన ఉదాహరణలు కూడా ఉన్నాయన్న విమర్శలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఏదైనా గుంపును చెదరగొట్టే ముందు నోటీసులు జారీ చేసి, హెచ్చరికలు ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల అనంతరం అత్యల్ప స్థాయిలో మాత్రమే బలప్రయోగం చేయాలి. అయితే క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు పూర్తిగా అమలవుతున్నాయా అనే ప్రశ్న తరచూ తలెత్తుతోంది. అరెస్టుల సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన ప్రక్రియలు అనేక సందర్భాల్లో కాగితాలకే పరిమితమవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. అరెస్టు కారణాలను తెలియజేయడం, వైద్య పరీక్షలు నిర్వహించడం, న్యాయ సహాయం కల్పించడం వంటి అంశాల్లో లోపాలు ఉన్నట్లు వివిధ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. అరెస్టు నిబంధనలను ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరించగా, నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును పరిమితం చేయాలని 20 శాతం మంది అభిప్రాయపడినట్లు సర్వేలు వెల్లడించాయి.

లాఠీఛార్జీలు, హింసాత్మక ఘటనల్లో గాయపడిన పౌరుల సంఖ్యకు సంబంధించి అధికారిక గణాంకాలు వాస్తవ పరిస్థితులను పూర్తిగా ప్రతిబింబించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల నమోదులో కూడా డేటా వ్యవస్థలో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పోలీసు వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థపైనే ప్రభావం పడే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పౌరుల హక్కులను పరిరక్షిస్తూ, చట్టపాలనను సమర్థంగా అమలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకం. ఒత్తిళ్లకు లోనై అక్రమ పద్ధతులను ఆశ్రయించడం పోలీసు వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం, ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. శిక్షణ దశ నుంచే మానవ హక్కులపై అవగాహన పెంచడం ద్వారా మాత్రమే ప్రజల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

అయితే "స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా–2025" సర్వేలో వెల్లడైన అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసు సిబ్బంది అభిప్రాయాలను సేకరించిన ఈ సర్వేలో పలు కీలక విషయాలు వెలుగుచూశాయి. బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై చర్యలు ఉండకూడదని 70 శాతానికి పైగా పోలీసులు అభిప్రాయపడగా, కోర్టు అనుమతి లేకుండానే అనుమానితులను అదుపులోకి తీసుకునే అధికారం ఉండాలని 69 శాతం మంది పేర్కొన్నారు. ప్రజల్లో భయం కలిగించేందుకు కఠిన చర్యలు అవసరమని 55 శాతం మంది భావించారు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని సమాజం నుంచి వచ్చే ఒత్తిడే బలప్రయోగానికి ఒక కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో కొన్నిసార్లు అమాయకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శలు ఉన్నాయి. నిందితులపై కఠినంగా వ్యవహరించాలని ప్రజల నుంచే ఒత్తిడి వస్తోందని మూడింట రెండు వంతుల మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నేర నియంత్రణ కోసం అసాంఘిక శక్తులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రయోజనకరమని 48 శాతం మంది పేర్కొనగా, ప్రత్యేక నిర్బంధ బృందాలు ఏర్పాటు చేయాలని 43 శాతం మంది సూచించారు.

2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో గాయపడిన వారి సంఖ్యకు సంబంధించి అధికారిక గణాంకాలపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆందోళనల సమయంలో పోలీసులు అనుసరించాల్సిన విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, చట్టబద్ధమైన పద్ధతుల్లోనే పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేలా శిక్షణ, పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పరకాలలో ఆర్టీసీ కార్గో సేవలు పునరుద్ధరించాలి




●హనుమకొండకు వెళ్లక తప్పని పరిస్థితి
●ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వ్యాపార వర్గాలు



రాసమల్ల మహేష్
పరకాల పట్టణవాసి



పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి

పరకాల,నేటిధాత్రి:
పరకాల పట్టణంలో ఆర్టీసీ కార్గో సేవలు నిలిచిపోవడంతో పార్సిల్ రవాణా కోసం ప్రజలు హనుమకొండపై ఆధారపడాల్సి వస్తోంది. గతంలో స్థానికంగా అందుబాటులో ఉన్న ఈ సౌకర్యం లేకపోవడంతో ప్రతి చిన్న అవసరానికీ ఇతర ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల ప్రయాణ వ్యయం పెరగడమే కాకుండా విలువైన సమయం కూడా వృథా అవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి చిన్న వ్యాపారులు, ఆన్‌లైన్ విక్రయదారులు, విద్యార్థుల, ఉద్యోగులపై అధిక ప్రభావం చూపుతోంది. వ్యాపార అవసరాలకు సంబంధించిన సరుకులు, విడిభాగాలు, పత్రాలు సకాలంలో గమ్యస్థానాలకు చేరకపోవడంతో లావాదేవీలు ఆలస్యమవుతున్నాయని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. అత్యవసరంగా పంపాల్సిన వస్తువుల కోసం ప్రత్యేకంగా హనుమకొండకు వెళ్లాల్సి రావడం అదనపు భారంగా మారిందని వారు చెబుతున్నారు. పరకాల పట్టణం వాణిజ్యపరంగా విస్తరిస్తున్న నేపథ్యంలో కార్గో సేవలకు రోజురోజుకూ అవసరం పెరుగుతోంది. పరిసర మండలాలు, గ్రామాల ప్రజలు కూడా ఈ కేంద్రంపైనే ఆధారపడేవారు. ప్రస్తుతం సేవలు లేకపోవడంతో వారికి దూర ప్రయాణం తప్పడం లేదు. దీంతో సమయపాలన దెబ్బతింటుండటంతో పాటు రవాణా ఖర్చులు కూడా పెరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఆర్టీసీ కార్గో సేవలు తిరిగి ప్రారంభమైతే వ్యాపార లావాదేవీలు మరింత సులభతరం అవుతాయని, స్థానిక మార్కెట్ అభివృద్ధికి తోడ్పాటునిస్తాయని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో ప్రజలకు వేగవంతమైన పార్సిల్ సౌకర్యం అందడంతో పాటు ఆర్టీసీకి కూడా అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

**రాసమల్ల మహేష్**
**పరకాల పట్టణ వాసి**

కార్గో సేవలు అందుబాటులోకి వస్తే ప్రజలకు ఎంతో ఉపశమనం లభిస్తుంది. వ్యాపార కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయి. రవాణా వ్యయం తగ్గి సమయం ఆదా అవుతుంది. సంబంధిత అధికారులు దీనిపై వెంటనే నిర్ణయం తీసుకుని సేవలను పునరుద్ధరించాలి.

**పరకాల కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి**

ఒక చిన్న పార్సిల్ పంపించాలన్నా హనుమకొండకు వెళ్లాల్సి రావడం వల్ల అదనపు ఖర్చు భరించాల్సి వస్తోంది. దీనివల్ల వ్యాపార నిర్వహణపై ప్రభావం పడుతోంది. పరకాలలోనే కార్గో సేవలు ప్రారంభిస్తే ప్రజలకు, వ్యాపార రంగానికి ఎంతో మేలు జరుగుతుంది. పరకాలతో పాటు పరిసర ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ యాజమాన్యం త్వరితగతిన చర్యలు చేపట్టి కార్గో సేవలను పునరుద్ధరిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుంది.

# విద్యార్థుల ముసుగులో అసాంఘిక శక్తుల దాడి!

●నిరసనలు సరే... మా సంగతేంటి?
●గాయపడిన పోలీసుల కుటుంబాల ఆవేదన.. తమకూ న్యాయం చేయాలని డిమాండ్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనల సందర్భంగా గాయపడిన ఢిల్లీ పోలీసు సిబ్బంది కుటుంబాలు తమకూ న్యాయం చేయాలని డిమాండ్ చేశాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై కొందరు ఆందోళనకారులు రాళ్లు, చెప్పులు విసురుతూ దాడి చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మీడియా ఎదుట బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడినా వారి గురించి ఎవరూ మాట్లాడటం లేదని కుటుంబ సభ్యులు వాపోయారు. గాయపడిన పోలీసు సిబ్బంది కుటుంబాలు మీడియా ముందుకు వచ్చి తమ అనుభవాలను పంచుకుంటూ, పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి.

గాయపడిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) కుమారుడు మాట్లాడుతూ, తన తండ్రి ఎదుర్కొన్న పరిస్థితిని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "మా నాన్న యూనిఫాం అంతా రక్తంతో తడిసిపోయింది. తలకు తీవ్ర గాయమై నాలుగు కుట్లు పడ్డాయి. ఆ పరిస్థితిలో ఆయనను చూసి మేమంతా భయాందోళనకు గురయ్యాం" అని తెలిపారు.

నిరసనల్లో విద్యార్థుల ముసుగులో కొందరు అసాంఘిక శక్తులు చొరబడి మూకుమ్మడిగా రాళ్ల దాడికి పాల్పడ్డారని తన తండ్రి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. వరుస దాడులతో పోలీసులు స్పందించే అవకాశం కూడా లేకుండా పోయిందని ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఓ సబ్‌ఇన్‌స్పెక్టర్ కుమార్తె మాట్లాడుతూ, తన తండ్రి 15 సంవత్సరాల పాటు భారత నౌకాదళంలో మెరైన్ కమాండోగా సేవలందించి ప్రస్తుతం ఢిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. జంతర్‌మంతర్ వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో కొందరు ఆయనను లాగి దాడి చేశారని, తీవ్రంగా గాయపడిన ఆయన దాదాపు నాలుగు గంటల పాటు స్పృహలో లేరని చెప్పారు.

"ఆ రోజు ఇంటికి తీసుకొచ్చినప్పుడు నాన్న యూనిఫాం మొత్తం రక్తంతో నిండిపోయింది. అలాంటి దృశ్యం మా జీవితంలో ఎన్నడూ చూడలేదు. కానీ తర్వాత సోషల్ మీడియాలో మా నాన్ననే నిందితుడిగా చిత్రీకరించారు. ఆయనపై దాడి చేసిన వారే న్యాయం కోరుతూ సుప్రీంకోర్టుకు వెళ్లారు. అందుకే మేమూ గాయపడిన పోలీసుల కుటుంబాలతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయించాం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

మరో అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ భార్య సీమ మాట్లాడుతూ, తన భర్త 33 ఏళ్లుగా పోలీసు శాఖలో సేవలందిస్తున్నారని చెప్పారు. నిరసనల సమయంలో ఆయనపై రాళ్లు, చెప్పులు విసిరి దాడి చేశారని, ఆ దాడిలో ఆయన ధరించిన హెల్మెట్ కూడా పగిలిపోయిందని తెలిపారు.

"ప్రస్తుతం ఎక్కడ చూసినా పోలీసులు ఆందోళనకారులపై బలప్రయోగం చేశారనే వార్తలే కనిపిస్తున్నాయి. కానీ గాయపడిన పోలీసుల గురించి ఎవరూ మాట్లాడటం లేదు. ప్రజల భద్రత కోసం పనిచేసే వారి బాధను కూడా దేశం గుర్తించాలి" అని ఆమె కోరారు.

మరో పోలీసు అధికారి కుమారుడు మాట్లాడుతూ, తమ తాత సరిహద్దు భద్రతా దళంలో (బీఎస్ఎఫ్) పనిచేసి 1971 యుద్ధంలో పాల్గొన్నారని, ఆయన స్ఫూర్తితోనే తన తండ్రి పోలీసు శాఖలో చేరారని తెలిపారు. బారికేడ్ల వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆందోళనకారులు రాళ్లతో దాడి చేశారని, సీనియర్ అధికారులను రక్షించే ప్రయత్నంలో తన తండ్రికి తలకు తీవ్ర గాయమై నాలుగు కుట్లు పడ్డాయని వివరించారు.

తాను కూడా విద్యార్థినేనని పేర్కొంటూ, "విద్యార్థుల పట్ల మా నాన్న ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించరు. కానీ ఈ నిరసనల్లో కొందరు రౌడీ మూకలు, సంఘ విద్రోహ శక్తులు చొరబడి హింసకు పాల్పడ్డాయి" అని పేర్కొన్నారు.

గాయపడిన పోలీసు సిబ్బంది కుటుంబాలు ఒకే స్వరంతో మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడులను సహించరాదని, బాధ్యులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాయి. తమకు కూడా సమాన న్యాయం జరగాలని విజ్ఞప్తి చేశాయి.

# అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపు**



హనుమకొండ, నేటిధాత్రి:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును ప్రతి అర్హుడైన పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 60వ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.

పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లను బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

డివిజన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ నాగరాజుతో కలిసి బూత్‌లను పరిశీలించిన డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే బలమని, ప్రతి ఓటు విలువైనదేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నవీన్, కమల్, సాజిత్, శ్రీనివాస్, కిషోర్, స్వప్న, మీన, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

●ఒక్క రోజులోనే 450 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ పెరుగుదల
●ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా మళ్లీ అగ్రస్థానంలో మైక్రోసాఫ్ట్

న్యూయార్క్, నేటిధాత్రి:
అమెరికా స్టాక్ మార్కెట్ చరిత్రలో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అరుదైన రికార్డు సృష్టించింది. కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులోనే సుమారు 450 బిలియన్ అమెరికన్ డాలర్లు (దాదాపు రూ.39 లక్షల కోట్లు) పెరిగి చరిత్రలోనే అత్యధిక ఒకరోజు మార్కెట్ విలువ పెరుగుదలను నమోదు చేసింది.

వాల్ స్ట్రీట్ చరిత్రలో ఏ నమోదిత సంస్థ కూడా ఒకే రోజులో ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ భారీ పెరుగుదలతో మైక్రోసాఫ్ట్, కృత్రిమ మేధస్సు (ఏఐ) చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియాను వెనక్కి నెట్టి, ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మరోసారి అగ్రస్థానాన్ని దక్కించుకుంది.

తాజా త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రకటన అనంతరం మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం ఎగిశాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ భారీగా పెరిగింది. ఒక్క రోజులో నమోదైన ఈ అదనపు మార్కెట్ విలువ దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే ఎక్కువగా ఉండటం విశేషం. ఈ చారిత్రక ర్యాలీ వెనుక ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన అజూర్ క్లౌడ్ సేవలు. విశ్లేషకుల అంచనాలను మించి అజూర్ క్లౌడ్ విభాగం ఆదాయం పెరగడం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని మరింత పెంచింది. కృత్రిమ మేధస్సు ఆధారిత క్లౌడ్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుండటంతో కంపెనీ ఆర్థిక ఫలితాలు అంచనాలను మించి నమోదయ్యాయి.

గత కొంతకాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, అధునాతన చిప్‌ల అభివృద్ధిపై బిలియన్ల డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. ఈ భారీ పెట్టుబడులు ఆశించిన ఫలితాలను ఇస్తాయా అనే సందేహాలు మార్కెట్‌లో వ్యక్తమయ్యాయి. అయితే తాజా ఆర్థిక ఫలితాలు ఆ సందేహాలను పూర్తిగా తొలగించాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ ఆధారిత క్లౌడ్ సేవలపై డిమాండ్ బలంగా కొనసాగుతుందని మైక్రోసాఫ్ట్ అంచనా వేయగా, పెట్టుబడిదారులు దీనిని సానుకూలంగా స్వీకరించారు. గత కొన్ని నెలలుగా టెక్నాలజీ కంపెనీలు ఏఐ పెట్టుబడులను తగ్గిస్తాయేమోనన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నప్పటికీ, మైక్రోసాఫ్ట్ ఫలితాలు ఆ అనుమానాలకు తెరదించాయి.

కార్పొరేట్ ప్రపంచం కృత్రిమ మేధస్సు సేవల కోసం భారీ స్థాయిలో ఆర్డర్లు ఇస్తోందని, ఆ అవసరాలను తీర్చగల క్లౌడ్ సేవల సంస్థలకు రాబోయే కాలం బంగారు యుగంగా మారనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మైక్రోసాఫ్ట్ నమోదు చేసిన ఈ చారిత్రక వృద్ధి ప్రభావంతో ఎన్విడియా, అమెజాన్, ఆల్ఫాబెట్ (గూగుల్) వంటి ఇతర ఏఐ ఆధారిత దిగ్గజాలపై కూడా మార్కెట్ విశ్వాసం మరింత బలపడింది.

# విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

●లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ సర్కారు కసరత్తు
●ఓపీటీ అనుమతులపై భారీ రుసుము విధించే యోచన



న్యూయార్క్, నేటిధాత్రి:
అమెరికాలో చదువు పూర్తి చేసిన తర్వాత అక్కడే ఉద్యోగాలు చేయాలనుకునే విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కారు భారీ షాక్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి విద్యార్థుల నుంచి ఏకంగా లక్ష అమెరికన్ డాలర్ల ఫీజు వసూలు చేసే ప్రతిపాదనపై అమెరికా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది.

ఇప్పటికే హెచ్–1బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజు విధించాలన్న ప్రతిపాదనకు అమెరికా కోర్టు అడ్డుకట్ట వేయడంతో, అదే లక్ష్యాన్ని మరో మార్గంలో అమలు చేయాలని ట్రంప్ సర్కారు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో విద్యార్థుల కోసం జారీ చేసే ఎఫ్–1 వీసా అనంతరం ఉద్యోగ అవకాశాల కోసం ఇచ్చే ఐచ్ఛిక ప్రాక్టికల్ శిక్షణ (ఓపీటీ) అనుమతులపై భారీ రుసుము విధించే అంశాన్ని అమెరికా అంతర్గత భద్రతా శాఖ పరిశీలిస్తున్నట్లు కథనంలో పేర్కొంది.

ఓపీటీ కార్యక్రమం ద్వారా విదేశీ విద్యార్థులు అమెరికాలో తమ విద్య పూర్తయ్యాక సాధారణంగా మూడు సంవత్సరాల వరకు ఉద్యోగాలు చేసే అవకాశం పొందుతారు. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితశాస్త్రం (ఎస్‌టీఈఎం) కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు.

2024 నాటి గణాంకాల ప్రకారం సుమారు 4.19 లక్షల మంది విదేశీ విద్యార్థులు ఓపీటీ పథకం కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఓపీటీ అనుమతులపై లక్ష డాలర్ల వరకు ఫీజు విధిస్తే విదేశీ విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం పడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఇక హెచ్–1బీ వీసాదారులపై భారీ ఫీజు ప్రతిపాదనను అమెరికాలోని ప్రముఖ సాంకేతిక సంస్థలు గతంలోనే వ్యతిరేకించాయి. అమెరికా విశ్వవిద్యాలయాల నుంచి పట్టభద్రులయ్యే విదేశీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో టెక్నాలజీ సంస్థలే కీలక పాత్ర పోషిస్తున్నందున, ఇటువంటి నిర్ణయాలు ప్రతిభావంతులైన విద్యార్థులను అమెరికాకు దూరం చేసే ప్రమాదం ఉందని అవి హెచ్చరించాయి.

ట్రంప్ సర్కారు ప్రతిపాదన అమల్లోకి వస్తే అమెరికాలో ఉన్నత విద్య పూర్తి చేసి అక్కడే ఉద్యోగ జీవితం ప్రారంభించాలని భావిస్తున్న లక్షలాది మంది విదేశీ విద్యార్థులపై దీని ప్రభావం పడే అవకాశముందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనపై అమెరికా ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, దీనిపై అంతర్జాతీయ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

# ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్..మెటాపై సైబర్ క్రైమ్ కేసు

●మెటా ఇండియా ప్రతినిధితో పాటు పలువురు సోషల్ మీడియా వినియోగదారులపై కేసు
●డీప్‌ఫేక్ వీడియో వ్యాప్తిపై సమగ్ర దర్యాప్తు ప్రారంభించిన హైదరాబాద్ పోలీసులు




హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన వీడియోను కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేశారనే ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మెటా ఇండియా ప్రతినిధితో పాటు పలువురు సోషల్ మీడియా వినియోగదారుల పేర్లను చేర్చి దర్యాప్తు చేపట్టారు.

భారత ప్రభుత్వం, ప్రముఖ సామాజిక మాధ్యమ సంస్థ మెటా మధ్య కొనసాగుతున్న వివాదం మరింత తీవ్రతరమైంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మెటాకు మరోసారి నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో, హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కూడా విచారణను వేగవంతం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, బీజేపీ నిరసన కార్యక్రమానికి సంబంధించిన ప్రధాని మోడీ వీడియోను కొందరు ఏఐ సాయంతో మార్ఫింగ్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వేదికల ద్వారా ఈ వీడియోలు విస్తృతంగా వ్యాపించినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

ఈ డీప్‌ఫేక్ వీడియోలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)తో పాటు సమాచార సాంకేతిక చట్టంలోని పలు నిబంధనలను ఉల్లంఘించినట్లు దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. ఈ వీడియోలను రూపొందించిన వారు ఎవరు? వాటిని ఎవరు ప్రచారం చేశారు? అవి ఇంత వేగంగా ఎలా వ్యాపించాయి? వాటిని అడ్డుకోవడంలో సామాజిక మాధ్యమాల భద్రతా వ్యవస్థ ఎందుకు విఫలమైంది? అనే అంశాలపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. ఇటీవల హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మెటా ప్రతినిధులను విచారణకు పిలిపించి, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ప్రకటనలు, మార్ఫింగ్ కంటెంట్, డీప్‌ఫేక్ వీడియోలను గుర్తించి తొలగించే విధానాలపై వివరణ కోరారు. దీనికి స్పందించిన మెటా ప్రతినిధులు తమ కంటెంట్ మోడరేషన్ విధానం, భద్రతా ప్రమాణాలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు సంబంధించిన వివరాలను అధికారులకు సమర్పించారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు ప్రారంభ దశలోనే ఉందని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వెల్లడించారు. డిజిటల్ ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ ఆధారంగానే అన్ని ఆరోపణలను పరిశీలిస్తున్నామని, ఇప్పటివరకు ఎవరిపైనా నేరం రుజువు కాలేదని స్పష్టం చేశారు. దర్యాప్తులో లభించే ఆధారాల మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999